



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 14-05-2024 సంపుటి : 06 సంచిక : 240 పేజీలు : 8 వెల : రూ

# ఏపీలో ముగిసిన పోలింగ్..

## ఓటింగ్‌కు ఇంకా బారులు తీరిన ఓటర్లు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల పోలింగ్ సోమవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 68 శాతం పోలింగ్ కాగా ఇంకా భారీ సంఖ్యలో ఓటర్లు బారులు తీరి ఉండడంతో పోలింగ్ శాతం 80 దాటుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తం 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలకు సోమవారం ఎన్నికలు జరుగగా పలు నియోజకవర్గాలు మినాహాయించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి .రాష్ట్రవ్యాప్తంగా 4,14,01,897 మంది ఓటర్లుండగా, వీటిలో2,03,39,851 మంది పురుష ఓటర్లు, 2,10,58,615 మంది మహిళా ఓటర్లు, 3,421, థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. ఎన్నికల నిర్వహణకు గాను 46,389 పోలింగ్ కేంద్రాలను నెలకొల్పి 1.6 లక్షల ఈవీఎంలను వినియోగించారు. 34,165 చోట్ల వెబ్‌క్యాస్టింగ్ ను ఏర్పాటుచేసి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. పోలింగ్ విధుల్లో 3.30 లక్షల మంది సిబ్బందిని నియమించి ఎన్నికలు నిర్వహించారు. గత ఎన్నికల్లో79.84 శాతం పోలింగ్ నమోదుకాగా,ఈసారి 83 శాతం పోలింగ్ జరుగుతుం దనిరాష్ట్ర ఎన్నికలఅధికారి ముఖేష్‌కుమార్ మీనాఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా 10 లక్షల యువ ఓటర్లు నమోదు కావడం పోలింగ్ శాతం పెరగడా నికి కారణమవు తుందని అధికా రులు అంచనా వేస్తున్నారు. అనం తపురం జిల్లా తాడిపత్రి పోలింగ్ కేంద్రానికి ఆరుబయట వరకు ఓటర్లు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. క్యూలైన్లో ఉన్న వారికి పోలింగ్ అధికారులు స్లిప్‌లు అందజేసి వారికే ఓటు హక్కును కల్పించనున్నారు.

# ఎపి ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు

**తెనాలి, మాచర్ల, అనంతపురం ఘటనలపై ఇసి సీరియస్**

**తెనాలి వైకాపా అభ్యర్థి గృహనిర్బంధానికి ఆదేశం**

**పుంగనూరు ఎస్ఐ సస్పెన్షన్‌కు ఆదేశం**

**వైకాపా తీరుపై టిడిపి ఆగ్రహం..ఇసికి ఫిర్యాదు**

**120 ఘటనలు జరిగాయని కనకమేడల వెల్లడి**



అమరావతి,మే13: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. పలుచోట్ల వైకాపా శ్రేణులు దాడులుకు దిగాయి. గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దాడులకు పాల్పడిన వారిపై గృహనిర్బంధంతో పాటు కేసులు పెట్టాలని ఈసీ ఆదేశించింది. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించింది. సాయంత్రం 4-6 గంటల మధ్య ఎలాంటి ఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈమేరకు తెదేపా అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను మాజీ ఎంపీ కనక మేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. ఉదయం నుంచి రాష్ట్రంలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెనాలి వైకాపా అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. పోలింగ్ పూర్తయ్యే వరకు శివకుమార్‌ను గృహనిర్బంధంలోనే ఉంచాలని పేర్కొంది. పోలింగ్ కేంద్రంలో శివకుమార్ క్యూలైన్‌లో వెళ్లకుండా నేరుగా వెళ్లడంపై ఓటరు అభ్యంతరం చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన శివకుమార్.. ఓటరు చెంపపై కొట్టారు. వెంటనే ప్రతిఘటించిన ఓటరు.. వైకాపా అభ్యర్థి చెంప చెళ్లుమని పించారు. అనంతరం శివకుమార్ అనుచరులు ఓటరుపై విచక్షణారహితంగా దాడికి దిగారు. ఈ ఘటన ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఇసికి టిడిపి ఫిర్యదు చేసింది.ఉదయం నుంచి ఏపీలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని తెదేపా మాజీ ఎంపీ కనక మేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పోలింగ్ వేళ శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ఈమేరకు తెదేపా అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను కనకమేడల ఈసీకి అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'అన్ని చోట్లా వైకాపా నేతలు హింసకు పాల్పడుతున్నారు. తెదేపా కార్యకర్తలు, ఏజెంట్లు, నేతలపై దాడి జరుగుతున్నా.. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైకాపా అభ్యర్థులు, నేతలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు. తెనాలి, తాడిపత్రి, నరసరావుపేట వైకాపా అభ్యర్థులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పల్నాడు, తాడిపత్రి, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఈసీ దృష్టికి తీసుకెళ్లాం.

# పులివెందులలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన ఏపీ సీఎం జగన్



పులివెందుల: ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్నది. ఉదయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. పులివెందుల భాకరాపురం జయమ్మ కాలనీలోని 138వ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటేశారు.ఈ సందర్భంగా క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లకు ఆయన అభివాదం చేశారు. బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటేయాలని కోరారు. కాగా, అంతకుముందు అందరూ కదిలి రండి, తప్పకుండా ఓటు వేయండి అంటూ ఎక్స్ వేదికగా పిలుపుని చ్చారు. మరోవైపు ఏపీ మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఓటువేశారు. సతీమణి భువనే శ్వరితో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన బాబు.. తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

# వారణాసిలో మోడీ భారీ రోడ్‌షో



ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించడానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు.మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు.శంఖనాదాలు, డోలు, దమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్య స్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు.


# ఏపీలో రీపోలింగ్‌కు నో ఛాన్స్ : సీఈవో ముఖేష్‌కుమార్ మీనా

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో చెదురుముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని, ఎక్కడా కూడా రీ పోలింగ్ కు అవకాశం లేదని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. సోమవారం ఎన్నికలు పోలింగ్ ముగిసిన తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల సరళిని వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనుకున్నదానికంటే ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటును వినియోగించుకోవడం శుభపరిణామని అన్నారు.రాష్ట్రంలో పలు పోలింగ్ కేంద్రాల్లో 275 బ్యాలెట్ యూనిట్, 600వీవీ ప్యాట్స్ లో సమస్యలు రాగా సాంకేతిక నిపుణులతో వాటిని సరిచేయడం, తమ వద్ద ఉన్న అదనపు మెషిన్ పంపించి సమస్యను పరిష్కరించామని పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గంలో 8 పోలింగ్ యూనిట్లను అన్నమయ్య జిల్లాలో కోడూరు, దర్శిలో 3 ఈవీఎం లు ధ్వంసం చేశారని, ధ్వంసానికి గురైన యంత్రాల్లో అమర్చిన చిప్‌లు భద్రంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ వాటి స్థానంలో మరో మిషన్లు ఏర్పాటుచేసి తిరిగి ఎన్నికలను కొద్ది గంటల్లోనే తిరిగి ప్రారంభించామని వివరించారు.ఓటరు జాబితాలో తమ పేర్లు లేవని తక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పల్నాడు, అనంతపురం, తెనాలిలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగాయని తెలిపారు. తెనాలిలో ఓటర్‌ను కొట్టిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశామని తెలిపారు. పోలింగ్ ముగిసిన 6 గంటల తరువాత కూడా రాష్ట్రవ్యాప్తంగా 3, 500 పోలింగ్ కేంద్రాల్లో వంద నుంచి రెండు వందల మంది, మరో 60 కేంద్రాల్లో మూడు వందలకు పైగా మంది ఓటర్లు క్యూలైన్లో నిలబడ్డారని తెలిపారు. మొత్తానికి రాత్రి 10 గంటల వరకు పోలింగ్ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.




# ఓటేసిన చంద్రబాబు. బాలకృష్ణ





అమరావతి,మే13: ఎపిలో పలువురు ప్రముఖులు ఉదయమే ఓటు వేశారు. అమరావతిలో చంద్రబాబు సతీమసమేతంగా ఓటేశారు. అలాగే పులివెందులలో జగన్ దంపతులు ఓటేశారు. ఇడుపులపాయలో షర్మిల ఓటేశారు. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా ఓటేశారు. పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఓటేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. తన సతీమణి వసుంధరతో కలిసి ఆయన ఓటు వేశారు. హిందూపు రంలోని ఓ పోలింగ్ కేంద్రంలోవారుతమఓటునువినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట బాలకృష్ణ దంపతులు తమ వేళ్లకు ఉన్నసిరాగుర్తులనుచూపించారు.నటుడు బాలకృష్ణ ప్రస్తుతం హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. టీడీపీ అభ్యర్థిగా ఆయన మరోసారి అక్కడి నుంచే బరిలో నిలిచారు. ఏపీలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దంపతులు సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షర్మిల, భర్త అనిల్‌తో కలిసి ఇడుపులపాయ లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.రైల్వేకోడూరు లో వైసీపీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. అందరూ ఓటుహక్కునువినియోగించుకోవాలనికోరారు. అధికారులు, పోలీసులు నిస్వార్థంగా పనిచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత ఉందని కోరారు. బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఓటేశారు.

# సంపాదకీయం

మంగళవారం 14-05-2024

## కేజ్రీ 'వాల్' అవుతారా

సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మాములుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుల్లో బెయిల్ దొరకడం అనేది అసాధ్యం.. కానీ కేజ్రీవాల్ కేసును స్పెషల్‌గా తీసుకొని మరీ బెయిల్ ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం.. జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. దీంతో తీహార్ నుంచి రిలీజ్ అయ్యారు కేజ్రీవాల్.. జైలుకు వెళ్లడానికి ముందే బీజేపీపై కత్తులు నూరారు కేజ్రీవాల్.. తనపై తప్పుడు కేసు నమోదు చేసి జైలుకు పంపారన్న కోపం పీక్స్‌లో ఉంది ఆయనకు.. అలాంటి కేజ్రీవాల్‌కు మళ్లీ బయటికి వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనే చాన్స్ వచ్చింది. దీంతో ఇప్పుడు దేశ రాజకీయాల్లో మరింత స్పైస్ యాడ్ కానుంది. ఇక ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో అరెస్ట్ అయ్యి, మధ్యంతర బెయిల్‌పై తీహార్ జైలు నుంచి విడుదలైన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాజాగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే 10 గ్యారంటీలను ప్రకటించారు కేజ్రీవాల్.ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆప్ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 24 గంటల విద్యుత్, ఉచిత విద్య , ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదాతో సహా పలు హామీలను ఇచ్చారు. భారత సరిహద్దు వెంబడి చైనా ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు.తాను జైలులో ఉన్నందున ఈ పది హామీల ప్రకటన ఆలస్యమైందని కేజ్రీవాల్ అన్నారు. దేశంలో ఇంకా ఎన్నికలు మిగిలి ఉన్నాయన్నారు. ఈ హామీలపై తాను ఇతర ఇండియా కూటమి భాగస్వాములతో చర్చించలేదని.., అయితే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని కేజ్రీవాల్ అన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు అమలయ్యేలా చూస్తానని హామీ ఇస్తున్నానని కేజ్రీవాల్ అన్నారు.ముందుగా రాబోయే ఎన్నికల్లో కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఏ మేరకు ఉంటుందో చూద్దాం.. మాములుగా కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఉన్న రాష్ట్రాల లిస్ట్‌లో ఫస్ట్ ప్లేస్‌లో ఉండేది ఢిల్లీ.. ఆ తర్వా పంజాబ్, హర్యాణా? ఇక రాజస్థాన్, గోవాలో ఉన్నా.. అది చాలా తక్కువ.. సో మూడు రాష్ట్రాల్లో కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఎక్కువే అని చెప్పాలి. ఇప్పటికే ఈ మూడు రాష్ట్రాల్లో ఆప్ జోరుగా ప్రచారం చేస్తుంది. ఇప్పుడా జోరు మరింత పెరగనుంది. ఢిల్లీలో కాంగ్రెస్‌తో ఆమ్ ఆద్మీ పార్టీ పొత్తు పెట్టుకుంది. ఇండియా కూటమిలో భాగంగా దేశ రాజధానిలోని ఏడు సీట్లలో ఆప్ నాలుగు.. మిగిలిన మూడు సీట్లలో కాంగ్రెస్ నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన రాజధానిపై ఫుల్ ఫోకస్ పెట్టనున్నారునెక్ట్స్ పంజాబ్.. ఇక్కడ 13 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఇక హర్యాణాలో ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉంది. బట్ ఇప్పుడు కేజ్రీవాల్ ఎంట్రీతో ప్రచార స్టైల్ మారనుంది. అసలు కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిన టైమింగ్ హైలేట్ అని చెప్పాలి. ఎందుకంటే ఆప్‌కు చివరి మూడు దశల పోలింగ్ చాలా ముఖ్యం.. మే 20, 25, జూన్ 1 వీటి పోలింగ్ ఉంది. ఢిల్లీ, హర్యానాల్లో ఆరో దశలో మే 25న.. ఆ తర్వాత పంజాబ్‌లో జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 2న ఆయన తిరిగి తీహార్‌కు వెళ్లనున్నారు. సో పర్ఫెక్ట్ టైమ్‌లో బెయిల్ వచ్చింది కేజ్రీవాల్‌కు..కేజ్రివాల్ ఇక స్టేజ్ ఎక్కినా.. రోడ్ షో నిర్వహించినా..ఇప్పటికే ఆయన ఈ పనిని మొదలు పెట్టారు. మరి ఈ పరిణామాలను ఎదుర్కోనేందుకు బీజేపీ ప్రిపేర్డ్‌గా లేదా? అంటే ఉందనే చెప్పాలి.. ఎందుకంటే.. జైలు నుంచి కేజ్రివాల్ బయటకు వస్తే ఆయనే సెంటరాఫ్ అట్రాక్షన్ అవుతారని బీజేపీకి కూడా తెలుసు. ఇప్పుడు బీజేపీకి ఒక్కటే చాయిస్ ఉంది. అది కేజ్రీవాల్ ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం.. ఎట్ ది సేమ్ టైమ్.. ఆయన జైలు నుంచి వచ్చాడు.. మళ్లీ జూన్ 2న లొంగిపోవాలని సుప్రీం ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేయడం.. బీజేపీ ఇదే టాపిక్‌పై ప్రచారం చేయనుంది.బట్ బీజేపీ ఈ స్ట్రాటజీని కేజ్రీవాల్ ఈజీగా ఓవర్‌కమ్ చేస్తారనిపిస్తోంది. ఎందుకంటే ఆయన ఓ మంచి వక్తి.. ఆయన ప్రచార స్టైల్ విద్య, ఉద్యోగం అన్నట్టుగా ఉంటుంది.

## ఐదేండ్లకోసారి ప్రభుత్వాలను ఎన్నుకునే అరుదైన అవకాశం ఎన్నికలు: కేటీఆర్



హైదరాబాద్: ఐదేండ్లకోసారి ప్రభుత్వాలను ఎన్నుకునే అరుదైన అవకాశం ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎలాంటి ప్రభుత్వం కావాలో రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశమని చెప్పారు. మన ప్రభుత్వాలను మనం నిర్ణయించే అధికారం ప్రజల చేతుల్లోనే ఉన్నప్పుడు.. ఇవాళ ఓటు వేయకుండా తర్వాత నిందిస్తే లాభం లేదని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బంజారాహిల్స్‌లోని నందీనగర్‌లో ఉన్న జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో కుమారుడు హిమాన్షు, సతీమణి శైలిమతో కలిసి కేటీఆర్ ఓటువేశారు. అనంతరం మాట్లాడుతూ.. దయచేసి అందరూ బయటకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. మంచి ప్రభుత్వాలను, మంచి నాయకులను, సమస్యలకు ప్రాతినిథ్యం వహించే వారికి ఓటెయ్యాలని సూచించారు.పోలింగ్ స్టేషన్‌లో కరెంటు కోతలు లేకుండా జనరేటర్లు పెట్టి ముగ్గురు ముగ్గురు అధికారులతోని ప్రభుత్వం కష్టపడుతున్నదని విమర్శించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడు తెలంగాణ తెచ్చిన పార్టీకి కేసీఆర్ నాయకుడని, తెలంగాణ కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం ఓటేశానని చెప్పారు.

## ఓటింగ్ కు ఆసక్తి చూపని హైదరాబాదీలు



తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 40.38శాతం పోలింగ్? నమోదైనట్లు ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు.అయితే, హైదరాబాద్ లో మాత్రం ఇప్పటివకు ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదైనట్లు చెప్పారు. ఓటు వేసేందుకు నగర ప్రజలు ఆసక్తి చూపడం లేదు.. 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా.. చాలామంది ప్రజలు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపకపోవడంతో ఓటర్లు లేక కేంద్రాలు వెలవెలబోతున్నాయి. దీంతో హైదరాబాద్, సికింద్రాబాద్?, మల్కాజిగిరి పార్లమెంట్? స్థానాల్లో పోలింగ్ మందకొడిగా సాగుతోంది.

## మేధావులు, విద్యావంతులు పోలింగ్ లో పాల్గొనాలి: హరీష్ రావు



సిద్దిపేట: తన కుటుంబ సభ్యులతో కలిసి భారత్ నగర్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నానని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటస్ స్కూల్ లో 114 పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొన్నాలని, గతంలో కంటే ఈ సారి ఎక్కువగా పట్టణాలలో పోలింగ్ పెరుగుతుందని అని చెప్పారు. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచన చేస్తున్నారని, మేధావులు, విద్యావంతులు పోలింగ్ లో పాల్గొనాలని హరీష్ రావు సూచించారు. ప్రజాస్వామ్యం బలంగా ఉండలంటే అందురు ఓటింగ్ లో పాల్గొనాలని, ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామిక దేశం భారత్ దేశం అని, గత పార్లమెంటు ఎన్నికలలో కంటే పోలింగ్‌శాతంపెరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రజలు తప్ప కుండా ఓటు హక్కును వినియో గించు కోవాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

## మూడు రోజులుగా కరెంట్ కట్.. ఓట్లు బహిష్కరించిన సీఎం రేవంత్ సొంత జిల్లా వాసులు



కొల్లాపూర్: రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా కరెంటు కోతలు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు వట్టి కోతలేనని మరోసారి రుజువైంది. ఏకంగా సీఎం సొంత జిల్లాలోని ఓ తండా మూడు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. కరెంటు వచ్చేవరకు ఓటేసేది లేదని ఆందోళనకు దిగారు. దీంతో ఓటర్లు లేకపోవడంతో ఆ ఊర్లోని పోలింగ్ కేంద్రంలో అధికారులు ఖాళీగా ఉండిపోయారు.నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అమరగిరి చెంచు గూడెంలో మూడు రోజులుగా కరెంటు లేకపోవడంతో గ్రామస్థులు ఓట్లు వేయకుండా ఆందోళనకు దిగారు. గత మూడు రోజుల నుంచి కరెంట్ లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము చెంచులమన్న ఉద్దేశంతోనే ఎవరూ ఇటువైకూడా రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు

## ఓటు హక్కు వినియోగించుకున్న వొడితల ప్రణవ్

హుజురాబాద్: మే 13కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం రానే వచ్చేసింది.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రధాన పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.హుజురాబాద్ మండలము సింగపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ వేసవి కాలం అధికంగా ఉండడం వలన ఓటర్లు తొందరగా పోలింగ్ బూత్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని,కొత్తగా వచ్చిన ఓటర్లు తమ యొక్క ఓటును భాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక కాబట్టి ప్రతి ఒక్కరూ తనవంతు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

## ఓటేసిన కోట శ్రీనివాసరావు, సందీప్ కిషన్, అనన్యనాగళ్ల



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. సాధారణ ప్రజలతోపాటు రాజకీయ, సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. హైదరాబాద్‌లో సినీ తారలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు జూబ్లీహిల్స్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.వృద్ధాప్యం కారణంగా నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ కేర్ టేకర్ సాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చిన కోట శ్రీనివాసరావు ఓటేసి.. ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు. మరోవైపు నందమూరి కల్యాణ్ రామ్, సందీప్ కిషన్, ఆదిసాయికుమార్, అనన్యనాగళ్ల, అల్లు శిరీష్, కిరణ్ అబ్బరవరం, మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణు, అక్కినేని నాగచైతన్య తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు నిశ్శబ్ద విప్లవానికి నాంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలంపూర్ పట్టణంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలంపూర్ పట్టణంలోని పోలింగ్ బూత్ నంబర్ 272లో ఆర్ఎస్పీ ఓటేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నాకు జన్మనిచ్చిన గడ్డ అలంపూర్‌లో తాను ఓటు హక్కును వినియోగించుకున్నాను. గ్రామాల్లో ఓట్ల పండగ వాతావరణం కనిపిస్తోంది. ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు పెద్ద ఎత్తున ఓటర్లు తరలివస్తున్నారు. ఇదీ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. ఓటు హక్కు నిశ్శబ్ద విప్లవానికి నాంది.ప్రజలే న్యాయ నిర్ణేతలుగా ఇచ్చే ఎన్నికల తీర్పులో? భారత రాజ్యాంగం రక్షించబడాలి, ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లాలి. మీరు కూడా మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోండి. ఓటు వేస్తున్న ప్రతి ఒక్కరికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఆర్ఎస్పీ.

## రాష్ట్ర వ్యాప్తంగా ఓటు హక్కును వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్స్



హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో( ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. కాగా, రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును ఉపయోగించుకొని ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలువురు ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామపంచాయతీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ట్రాన్స్ జెండర్ జనని ఓటు హక్కను వినియోగించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును విజ్ఞతతో ఆలోచించి వేయాలన్నారు. అన్ని విధాలుగా అండగా ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలని వారు సూచించారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

హైదరాబాద్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. మోండా మార్కెట్‌లోని ఇస్లామియా హైస్కూల్‌లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యత. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 24.91 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.



## ఎన్నికలను బహిష్కరించిన వంక బొత్తప్పగూడెం గ్రామ ఓటర్లు

ఏలూరు, మే 13 కొయ్యలగూడెం మండలం వంక బొత్తప్పగూడెం గ్రామ ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. గ్రామాన్ని ఐటీడీఏ పరిధిలో లో కలపాలని ఎన్నికలను బహిష్కరించా రు. 2019 ఎన్నికల్లో కూడా ఇదేవి ధంగా ఎన్నికలను బహిష్కరించారు.

## ఓటు వేసిన సత్యవేడు ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం

చిత్తూరు మే13 సత్య వేడు నియోజక వర్గం తెదేపా ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి శ్రీకోనేటిఆదిమూలంతన అమూల్యమైన ఓటును వినియో గించుకున్నారుప్రజలుతమఓటును ప్రశాంతమైనవాతావరణంలోఉపయోగించుకోవాలని, నియోజక వర్గం లో వుండేఓటర్లుఅందరు అమూల్యమైనఓటునుఉపయో గించుకోవాలనికోరడంజరిగింది...

## జనసేన, వైకాపా నేతల మధ్య ఘర్షణ

బాపులపాడు, మే 13 బాపుల పాడు జడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో జనసేన వైసిపి నేతల మధ్య ఘర్షణ చేలరేగింది. జనసేన ఏజెంట్లను బయటకు పంపిస్తున్నారు అంటూ ఫిర్యాదులు రావడంతో పోలింగ్ కేంద్రం వద్దకు జనసేన సమన్వ యకర్త చలమశెట్టి రమేష్ బాబు చేరుకున్నారు. వైసీపీ నేత గోసుల శివభారత్ రెడ్డి పోలింగ్ కేంద్రంల ని జనసేన ఏజెంట్లను బయటికి పంపిసున్నా రనిచలమలశెట్టి రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇరువురు నేతలమధ్య తీవ్ర వాదోప వాదనలు చేసుకున్నాయి. పోలీసు లుఇరువర్గాలకు సర్ది చెప్పారు.

## అంబేద్కర్ విగ్రహం తల తొలగించిన దుండగులు

నెల్లూరు,మే13 (ఆంధ్రరేఖ.ప్రతినిధి)నెల్లూరుజిల్లావెంకటగిరి పట్టణంలోగుర్తుతెలియనివ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వెంకటగిరి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తలతొలగించారుదుండగులు. సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు అంబేద్కర్ తలను ధ్వంసం చేసినట్లు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి, మే 13 (ఆంధ్రరేఖ. ప్రతి నిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేటలో స్థానిక అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణంలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సిబ్బందికి తగు సూచనలు చేసారు. ప్రిసైడింగ్ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా క్రమపద్ధతిలో తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. 13వ తేదీన ఉదయం 5 గంటల్లోగా ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు.

# పార్టీ మారి మరీ టిక్కెట్ దక్కించుకున్నారు...

విజయవాడ, మే 13 సాధారణంగా ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కానీ గెలుపు కోసమే కొందరుపక్క పార్టీల్లో జంప్ చేస్తారు. టిక్కెట్ దక్కక కొందరు.. నాయకత్వాల తీరు నచ్చక మరికొందరు పక్క పార్టీల్లో చేరుతారు. గెలుపు కోసం గట్టిగానే ప్రయత్నం చేస్తారు. అదే సమయంలో ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. అయితే ఏపీలో మాత్రం ఈ ఎన్నికల ముందు చాలామంది నాయకులు పార్టీలను విడిచిపెట్టారు. పక్క పార్టీలో చేరి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు ముందు ఎదుట పార్టీల్లో చేరి టికెట్ పొందిన వారి గురించి ఒక సారీ తెలుసుకుందాం.ఎన్నికలకు కొద్ది వారాల ముందే టిడిపిలో చేరారు రఘురామకృష్ణం రాజు. నరసాపురం సిట్టింగ్ ఎంపీగా ఉంటూ బిజెపి టికెట్ ఆశించారు. కానీ టికెట్ భూపతి రాజు శ్రీనివాస శర్మకు దక్కింది. దీంతో చివరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరిన రఘురామకృష్ణంరాజు ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. తిరుపతి నుంచి జనసేన అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు పోటీ చేస్తున్నారు. కొద్ది వారాల ముందే ఆయన వైసీపీ నుంచి బయటకు వచ్చి జనసేనలో చేరారు. చిత్తూరు ఎమ్మెల్యేగా ఉన్న ఆయనకు పవన్ తిరుపతి సీటు ఇచ్చారు. 2019లో వైసీపీ తరఫున మచిలీపట్నం ఎంపీగా పోటీ చేసి గెలిచారు వల్లభనేని బాలశౌరి. ఎన్నికలకు ముందు జనసేనలో చేరారు. ఆ పార్టీ తరఫున మచిలీపట్నం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నారు.

భీమవరం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులపర్తి రామాంజనేయులుఎన్నికల షెడ్యూల్ వచ్చేవరకు టిడిపిలోనే ఉన్నారు. ఒత్తులు భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించడంతో టీడీపీ నుంచి జంప్ చేశారు. టికెట్ దక్కించుకొని పోటీ చేస్తున్నారు. అనకాపల్లి నుంచి పోటీ చేస్తున్న కొణతాల రామకృష్ణ కొద్దిరోజులుగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండేవారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందే ఆయన జనసేనలో చేరారు. అనకాపల్లి టికెట్ దక్కించుకున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జనసేన తరఫున పోటీ చేస్తున్నారు. వైసీపీలో ఎమ్మెల్సీగా ఉన్న ఆయన కొద్ది నెలల ముందే జనసేనలో చేరారు. ఆ పార్టీ టికెట్ దక్కించుకున్నారు. విజయవాడ ఎంపీగా ఉన్న టిడిపి నేత కేసినేని నాని ఆ పార్టీతో విభేదించి వైసీపీలో చేరారు. చేరిన రోజే వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఖరారు అయ్యారు. హిందూపురం పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా జోలద రాసి శాంత పోటీ చేస్తున్నారు. ఆమె పార్టీలో చేరకముందే అభ్యర్థిత్వం ఖరారు కావడం విశేషం. మచిలీపట్నం వైసీపీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ టికెట్ దక్కించుకున్నారు. ఆయనకు రాజకీయాలతో ఎంత మాత్రం సంబంధం లేదు. కానీ పార్టీలో చేర్చుకొని టికెట్ ఇచ్చారు. గొల్లపల్లి సూర్యారావు టిడిపి టికెట్ కోసం ప్రయత్నం చేశారు. దక్కకపోయేసరికి వైసీపీలో చేరారు. రాజోలు అసెంబ్లీ టికెట్ దక్కించుకున్నారు. తిరువూరులో టిడిపి నేత నల్లగట్ల స్వామి దాసు ఎన్నికలకు కొద్ది వారాల ముందే వైసీపీలో చేరారు. వైసిపి టికెట్ పొందారు. వైసీపీలో ఉన్న వాసంశెట్టి సుభాష్ కు టికెట్ నిరాకరించడంతో టీడీపీలో చేరారు. రామచంద్రాపురం టికెట్ దక్కించుకున్నారు. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కి ఆ పార్టీ టికెట్ నిరాకరించింది. ఆయన టిడిపిలో చేరకముందే ఆ పార్టీ నూజివీడు టికెట్ను ఆఫర్ చేసింది. గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ టికెట్ను యార్లగడ్డ వెంకట్రావు ఆశించారు. దక్కకపోయేసరికి టిడిపిలో చేరి టికెట్ తగ్గించుకున్నారు.కర్నూలు జిల్లా ఆలూరు సిటీ ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరు జయరాం కు ఆ పార్టీ అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదు. దీంతో టీడీపీలో చేరి గుంతకల్ అసెంబ్లీ టికెట్ తగ్గించుకున్నారు. మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ఆ పార్టీ టికెట్ నిరాకరించింది. దీంతో ఈయన టిడిపిలో చేరి అదే టికెట్ సొంతం చేసుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు నెల్లూరు జిల్లాకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులు వైసీపీలో ఉండేవారు. నాయకత్వంతో విభేదించి టిడిపిలో చేరారు. ప్రభాకర్ రెడ్డికి ఎంపీ టికెట్, ప్రశాంతి రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ తగ్గడం విశేషం. చిత్తూరు జిల్లా సత్యవేడు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు ఆ పార్టీ టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన టిడిపిలో చేరారు. సత్యవేడు అసెంబ్లీ టికెట్ దక్కించుకున్నారు. మొత్తానికైతే ఏపీ ఎన్నికల్లో దాదాపు ఒక 50 మంది నాయకులు పక్క పార్టీల్లోకి జంప్ చేసి టికెట్లు దక్కించుకున్నారు. వారికి ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

# ఏపీలో కమలం లెక్కేంటి

విజయవాడ, మే 13 ) ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 10 స్థానాల్లో పోటీ చేస్తోంది. మరి వీటిలో ఎన్ని దక్కించుకుంటుంది? ఎలా పోరాటం చేస్తుంది? అనేది ఆసక్తిగా మారింది. పోటీ చేసే స్థానాల్లో ఎస్సీలకు రిజర్వ్ చేసినవి కూడా ఉండడం గమనార్హం. బద్వేల్, విజయవాడ వెస్ట్, జమ్మలమడుగు, అరకు, ఆదోని, విశాఖ నార్త్, కైకలూరు, ధర్మవరం, అనపర్తి, ఎచ్చెర్ల. ఈ పది స్థానాల్లోనూ బీజేపీ ఒకటి రెండు మినహా.. అన్ని చోట్లా బలమైన అభ్యర్థులనే నిలిపింది. ఆర్థికంగా, రాజకీయంగా కూడా.. వారు బలంగా ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఆ పది మంది గెలుపు ఉంటుందనేది ఆసక్తిగా మారింది.బద్వేల్: కడప జిల్లాలోని ఎస్సీ నియోజకవర్గం. ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా సొంగా రోషన్కుమార్ను దింపారు. ఈయన ఆర్థికంగా బలంగా లేకపోవడం మైనస్. అయితే.. టీడీపీ తరఫున ఉన్న కేడర్ను తనవైపు తిప్పుకొన్నారు. ఇది ఆయనకు ప్లస్ అవుతోంది. ఇక్కడ నుంచి వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధ బరిలో ఉన్నారు. ఈమెకు వైఎస్ అవినాష్ సహా పార్టీ నాయకులు అండ ఉంది. దీనికి తోడు మహిళ అనే సానుభూతి కూడా కలిసి వస్తోంది. దీంతో ఫైట్ టఫ్ అయినా.. గెలుపు సుధదేనని చెబుతున్నారు. విజయవాడ వెస్ట్: అందరికీ కళ్లూ ఎక్కువగా పడిన నియోజకవర్గం విజయవాడ వెస్ట్. ఇక్కడ నుంచి సుజనా చౌదరి బీజేపీ తరఫున పోటీలో ఉన్నారు. కోట్లకు కోట్లు కుమ్మరిస్తున్నారని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఇక్కడ టీడీపీ ఆయనకు కలిసి వస్తున్నా.. జనసేన తరఫున ప్రచారంలో ఎవరూ కనిపించడం లేదు. పైగా మైనారిటీ ఓట్లు ఈయనకు పడే అవకాశం లేదు. నియోజకవర్గానికి చెందిన నాయకుడు కాదు. దీంతో ఈ సీటు దక్కడం అంత ఈజీ అయితే కాదు. జమ్మలమడుగు: ఆదినారాయణరెడ్డి బరిలో ఉన్నారు. ఈయనకు బలమైన ఓటు బ్యాంకు ఉండడం.. స్థానికంగా పోల్ మేనేజ్మెంట్పై పట్టు ఉండడంతో ఈయన గట్టి పోటీ ఇచ్చినా ఇది వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట కావడంతో ఆది గెలిస్తే సెన్సేషనే అవుతుంది. అరకు: ఇది ఎస్టీ నియోజకవర్గం. మోడీ ప్రభావం ఇక్కడ ఉంటుందని బీజేపీ ఆశలు పెట్టుకుంది. పైగా టీడీపీకి కూడా బలమైన నియోజకవర్గం. పంగి రాజారావును బీజేపీ ఇక్కడ నిలబెట్టింది. బలమైన వైసీపీ ఓటు బ్యాంకును చిల్చితేనే తప్ప.. ఇక్కడ ఆయన విజయం దక్కించుకోవడం సాధ్యం కాదనే వాదన ఉందిఆదోని: కర్నూలు జిల్లా ఆదోని నుంచి బీజేపీ పీవీ పార్థసారథికి అవకాశం కల్పించారు. ఈయన గెలుపుపై భారీగానే ఆశలు ఉన్నాయి. కానీ, వైసీపీ ఓటు బ్యాంకు స్ట్రాంగ్? ఇక్కడ ఓటరు మరోసారి వైసీపీ సాయిప్రసాద్ రెడ్డి వైపే ఉన్నారంటున్నారు.విశాఖ నార్త్: మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును ఇక్కడ నిలబెట్టారు. ఆయనకు ఉన్న ఇమేజ్. మంచితనం.. ప్రజల్లో ఉన్న సానుభూతి వంటివి కలిసి వచ్చే అవకాశం ఉంది. అయితే వైసీపీ నుంచి గత ఎన్నికల్లో ఓడి ఐదేళ్ల పాటు ప్రజల్లో ఉన్న కెకె రాజుతో గట్టి పోటీ ఎదురవుతోంది. ఇక్కడ కొద్దిగా ఛాన్స్ అయితే ఉంది.ః కైకలూరు: మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. గత 2014లో గెలిచిన ఆయన మంత్రిగా కూడా చేశారు. ఇది ఆయనకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. గెలిచే అవకాశం కూడా ఉంది. ఇది బీజేపీ గెలిచే సీట్లలో ఒకటిగా పేర్కొంటున్నారు.ధర్మవరం: బీజేపీ ఫైర్ బ్రాండ్ సత్యకుమార్ యాదవ్ ఇక్కడ బరిలో ఉన్నారు. ఆయన గెలుపు కోసం. టీడీపీ కూడా ప్రయత్నిస్తోంది. కానీ, వైసీపీ ఇక్కడ బలంగా ఉండడం. బీజేపీలోనే వరదాపురం సూరి.. ప్రచారానికి దూరంగా ఉండడం వంటివి సత్యకుమార్కు మైనస్గా మారాయి. ఇక్కడ గెలవడం సాధ్యం కాకపోవచ్చనే అంచనాలు కూడా వస్తున్నాయి.అనపర్తి: ఈ సీటును బీజేపీ దక్కించుకునే అవకాశం ఉంది. ఇక్కడి టీడీపీ నాయకుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి చివరి నిమిషంలో బీజేపీ కండువాకప్పి.. టికెట్ ఇచ్చారు. ఇది బీజేపీకి మేలు చేసే అవకాశం ఉంది. సో.. ఇక్క దకూడా పార్టీ గెలిచే ఛాన్స్ ఉందంటున్నా ప్రస్తుతానికి గట్టి పోటీయే ఉంది. ఎచ్చెర్ల: శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి ఎన్. ఈశ్వరరావుకు ఇచ్చారు. కానీ ఇక్కడ టీడీపీ నుంచి పెద్దగా సహకారం లేదనే టాక్ ఉంది. పైగా.. వైసీపీ బలంగా ఉండడంతో ఇక్కడ బీజేపీ గెలుపు గుర్రం ఎక్కే అవకాశం లేదు. కట్ చేస్తే: మొత్తంగా 10 స్థానాల్లో మూడు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన బీజేపీ ఒకటి రెండు సీట్లు దక్కించుకునే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఎన్నికల సిత్రాలు ఇంతింత కాదయా

నెల్లూరు, మే 13 ఫర్ ఎగ్జాంపుల్ ఏపీలో కూటమిగా ఏర్పడిన బీజేపీ, టీడీపీ, జనసేన.. గత ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. ఒకరిపై ఒకరు చేసుకున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు.. చంద్రబాబు ప్రధాని మోడీపై చేసిన విమర్శలు అన్నీ ఇన్నీ కావు.. ఇక జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఇందులో ఏం తక్కువ కాదు. ఏపీకి పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ చాలా విమర్శలు చేశారు. కానీ ఈసారి ఎన్నికలు వచ్చే సరికి సీన్ మారిపోయింది. అధికారం కోసం ఏకమయ్యారు. వైసీపీపై యుద్ధానికి శంకం పూరించారు. ప్రస్తుతం ఒకే వేదికపై కూర్చొని కలిసి అధికార పార్టీని టార్గెట్ చేశారు. ముఖ్యంగా బీజేపీ–టీడీపీ పొత్తునైతే దాదాపు ఎవరూ ఎక్స్పెక్ట్ చేయలేదు. కానీ దాన్ని చేసి చూపించారు చంద్రబాబు, మోడీ. ఈ ఎన్నికల్లో ఇదే పెద్ద ఎన్నికల స్టంట్..ఇదే పెద్ద షాక్ అనుకుంటే.. వైఎస్ఆర్టీపీ పార్టీ పెట్టిన వైఎస్ షర్మిల.. దానిని కాంగ్రెస్లో విలీనం చేయడం మరో విశేషం. ఏ కాంగ్రెస్ పార్టీపై అయితే షర్మిల తీవ్ర విమర్శలు చేశారో.. అదే కాంగ్రెస్లో ఆమె తన పార్టీని విలీనం చేస్తారని అస్సలు ఎవరూ ఊహించి ఉండరు. ఇదే ఒక హైలేట్ అయితే.. కాంగ్రెస్లో చేరిన షర్మిల అన్నయ్య వైఎస్ జగన్ను టార్గెట్ చేయడం హైలేట్కే హైలేట్.. గత ఎన్నికల సమయంలో వైఎస్ షర్మిల అన్నయ్య కోసం మండుటెండల్లో తిరిగారు. జగన్ను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు అన్నయ్యపై విమర్శలు చేస్తూ..అది కూడా అలాంటి ఇలాంటి విమర్శలు కాదు. సొంత చెల్లికే న్యాయం చేయలేని వాడు.. ప్రజలకు ఏం చేస్తాడంటూ.. వ్యతిరేక రాగం ఎత్తుకున్నారు.ఇందులో కోసమెరుపు ఏంటంటే.. అన్నాచెల్లెల్ల మధ్య తగువులాటలో చిక్కుకొని ఎటూ తేల్చుకోలేక విమానం ఎక్కేసిన విజయమ్మ కూడా.. ఆఖరి నిమిషంలో ఎవరికి ఊహించని షాక్ ఇచ్చారు. ఇన్నాళ్లు న్యూట్రల్గా కనిపించిన విజయమ్మ.. ఇప్పుడా ముసుగును తొలగించి.. షర్మిలకు జై కొట్టారు. కడప ప్రజలు ఆమెను పార్లమెంట్కు పంపించాలంటూ ఓ ట్వీటారు.. ఇది కూడా ఫ్యూర్ ఎన్నికల స్టంటే.ఇక మరో హైలేట్.. పవన్ కల్యాణ్, చింతమనేని ప్రభాకర్ ఉమ్మడి ఎన్నికల ప్రచారం.. గత ఎన్నికల్లో వీరిద్దరి చేసుకున్న పరస్పర విమర్శలు ఆ ప్రాంత ప్రజలు, సోషల్ మీడియా మర్చిపోలేదు. చింతమనేనిని ఓ రౌడీ అన్నారు పవన్.. దానికి కౌంటర్గా చింతమనేని చిందులు వేశారు. కానీ ఇదంతా గతం.. అప్పుడంటే వేరు వేరుగా పోటీ చేశారు.. కానీ ఇప్పుడు కూటమిలో ఉన్నారు కదా.. వెంటనే టంగ్ ట్విస్ట్ అయ్యింది. ప్రేమ ఉన్నవారే తిట్టుకుంటారు? కొట్టుకుంటారు? అంటూ జనసేనాని సెలవిచ్చేశారు.ఇదేక్కడి రాజకీయమని ముక్కున వేలేసుకుంటున్నారు ప్రజలు.. అంటే ఇప్పుడు తిట్టుకుంటున్న వాళ్లు వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అవకాశాలు కూడా ఉన్నట్టే కదా.ఇవీ మెయిన్ లీడర్స్ పంచాయితీలు.. ఇప్పుడు రెండో స్థాయి నేతల విషయానికి వద్దాం.. టీడీపీలో టికెట్ దక్కని వారు వైసీపీలో చేరారు. వైసీపీలో టికెట్ దక్కని వారు టీడీపీలో చేరారు. కండువాలు మారాయి. పార్టీల పేర్లు మారాయి. అభ్యర్థులు మాత్రం వారే ఉన్నారు.

# విశాఖ టూ తిరుపతి...

విశాఖపట్టణం, మే 13 తిరుమల శ్రీవారి దర్శనంతో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీనివాస మంగాపురం, తిరుచానూరు మూడ్రోజుల ఎయిర్ టూర్ ప్యాకేజీ ఐఆర్సీటీసీ అందిస్తోంది. విశాఖ నుంచి తిరుపతికి ఈ టూర్ ప్యాకేజీ అందిస్తోంది.తిరుమల శ్రీవారిని ఏడాదిలో ఒక్కసారైనా దర్శించుకోవాలని భక్తులు భావిస్తుంటారు. అయితే తిరుమల దర్శనం అంత సులభం మాత్రం కాదు, దర్శన టికెట్లు, వసతి సదుపాయం ఇలా ఎంతో వ్యయప్రయాసలతో కూడుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐఆర్సీటీసీ తిరుమల శ్రీవారి దర్శనం, కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీనివాస మంగాపురం, తిరుచానూరు పర్యటనల ప్యాకేజీ అందిస్తోంది. రూ.17 వేల ప్రారంభ ధరలో విశాఖపట్నం నుంచి తిరుపతి ఎయిర్ టూర్ ప్యాకేజీని అందుబాటులో ఉంటుంది. మూడు రోజుల పాటు ఎయిర్ టూర్ ప్యాకేజీ అందిస్తోంది ఐఆర్సీటీసీ.

ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాలోని తిరుమల తిరుపతి ప్రముఖ దేవాలయ పట్టణం. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నిత్యం లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. తిరుమల కొండపై అద్భుతమైన ఆలయం, కొండ దిగువల తిరుపతి పట్టణం ఉంటాయి. తిరుమల ఆలయం, తిరుపతి పట్టణంలోని అనేక దేవాలయాలు దాని పరిసరాలు ప్రశాంతమైన, నిర్మలమైన వాతావరణాన్ని అందిస్తాయి. తిరుపతి చెక్క బొమ్మలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఒక రకమైన ఎర్రటి చెక్కతో ఇక్కడ బొమ్మలను తయారు చేస్తారు.

విమాన వివరాలుతేదీ సెక్టార్ ఫ్లైట్ నెం. బయలుదేరు సమయం చేరుకునే సమయం

24.05.2024 ఐజి–ఎఖీ 6ఇ7063 10.25 ఆఓ 12.10 ఖఓ

26.05.2024 ఎఖీ–ఐజి 6ఇ7064 5.00 ఖఓ 6.35 ఖఓ

ఒక్కో వ్యక్తికి థర్డ్‌క్లాస్ సింగిల్ ఆక్యుపెన్సీడబుల్ ఆక్యుపెన్సీట్రిపుల్ ఆక్యుపెన్సీ చైల్డ్ విత్ బెడ్( చైల్డ్ విత్ అవుట్ బెడ్(5–11 జవజీతీబ)కంఫర్ట్ రూ.21290 రూ.17920 రూ.17730 రూ.16105 రూ.15610

2 సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులకు రూ. 1500 నేరుగా విమానాశ్రయ కౌంటర్లలో చెల్లించాల్సి ఉంటుంది. తిరుమలతో పాటు పలు దేవాలయాల దర్శనాలకు భక్తులు తప్పనిసరి డ్రెస్ కోడ్ పాటించాలి.

జెంట్స్ : ధోతీ (తెలుపు), షర్టులు లేదా కుర్తాలు, పైజామా

లేడీస్ : చీర లేదా సల్వార్ ఖమీజ్

పర్యాటకులు ఆలయాల దర్శన సమయాల్లో టీ–షర్టులు, జీన్స్ దుస్తులను ధరించకూడదు.

టూర్ సర్క్యూట్లు వివరాలు : విశాఖపట్నం – తిరుపతి – కాణిపాకం – శ్రీనివాస మంగాపురం – శ్రీకాళహస్తి – తిరుచానూరు – తిరుమల – తిరుపతి – గోవిందరాజస్వామి ఆలయం – ఇస్కాన్ ఆలయం – విశాఖపట్నంటూర్ వివరాలు :డే 01 : (24.05.2024) : విశాఖపట్నం –తిరుపతి


విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 10:25 గంటలకు విమానం బయలుదేరుతుంది. మధ్యాహ్నం 12:10 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. తిరుపతి విమానాశ్రయం నుంచి పికప్ చేసి హోటల్ లో చెక్–ఇన్ చేస్తారు. హోటల్లో ఫ్రెష్ అవుతారు. భోజనం చేసిన తర్వాత కాణిపాకం, శ్రీనివాస మంగాపురం సందర్శనానికి వెళ్తారు. సాయంత్రం తిరిగి హోటల్కి చేరుకుంటారు. రాత్రికి హోటల్లోనే బస చేస్తారు.డే 02 : (25.05.2024) – తిరుపతిహోటల్లో బ్రేక్ ఫాస్ట్ తర్వాత తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్తారు. దర్శనం తర్వాత లంచ్ చేసి, శ్రీకాళహస్తి, తిరుచానూరు సందర్శనకు తీసుకెళ్తారు. సాయంత్రం తిరిగి హోటల్కి చేరుకుంటారు. రాత్రికి హోటల్ బస చేస్తారు.డే 03 : (26.05.2024) : తిరుపతి –విశాఖపట్నంబ్రేక్ ఫాస్ట్ తర్వాత, హోటల్ నుంచి చెక్ అవుట్ చేస్తారు. గోవింద రాజస్వామి దేవాలయం, ఇస్కాన్ దేవాలయం సందర్శిస్తారు. సాయంత్రం 3:00 గంటలకు తిరుపతి ఎయిర్ పోర్టులో డ్రాప్ చేస్తారు. సాయంత్రం 5 గంటలకు విశాఖకు విమానం బయలుదేరుతుంది. సాయంత్రం 6:35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటా

## ఓటు హక్కును వినియోగించుకున్న కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు ఐపియస్..



కర్నూలు:మే :14.( విభారె) కర్నూలు జిల్లా కేంద్రంలో బి.క్యాంపులోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు ఐపియస్ సతీమణితో కలిసి ఓటు వేశారు.ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉన్నది.పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.కర్నూలు జిల్లా లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది.

## ఓటు హక్కును వినియోగించుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్..



కర్నూలు:మే :14( విభారె) కర్నూలు జిల్లా కేంద్రంలో కొత్తపేటలోని సెయింట్ జోసఫ్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ సతీమణితో కలిసి ఓటు వేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు జిల్లా లో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.జిల్లా పరిధిలో ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడూ భద్రతను పర్యవేక్షిస్తున్నాము.ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉన్నది.పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు**



కర్నూల్ మే 13: కర్నూలు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు అందరికీ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు గారు అభినందనలు తెలియజేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు. బాబురావు గారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళిక అబద్ధంగా ఎన్నికలు నిర్వహించిన కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీమతి సృజన గారికి, మరియు భద్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ గారికి మరియు పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు, రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, కర్నూలు జిల్లా ప్రజలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నదని ప్రశాంతంగా జరగడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని బాబురావు గారు తెలియజేశారు.



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నైనా ఆళ్లగడ్డ పట్టణంలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగినది అలాగే ఎస్ లింగన్న మరియు సర్వాయి పల్లె గ్రామాలలో ఓటింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరిగినది ఎలాంటి అల్లర్లు గొడవలు జరగలేదు ఓటింగ్ శాతం కూడా 71% జరిగినది

# పకడ్బందీగా మాక్ పోల్ ప్రక్రియను నిర్వహించండి

**ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టండి**

**జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన**



కర్నూలు, మే 13:- పకడ్బందీగా మాక్ పోల్ ప్రక్రియను నిర్వహించి, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన పోలింగ్ అధికారులను ఆదేశించారు.. సోమవారం ఉదయం 5.30 గంటలకు కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక కింగ్ మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 197,198, 199, 200,201 పోలింగ్ కేంద్రాల్లో, ఉదయం 6.10 గంటలకు పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని కేంద్రీయ విద్యాలయంలోని 197, 195 ం, 195 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న మాక్ పోల్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించి ఉదయం 5.30 గంటలకే ప్రారంభించిన మాక్ పోల్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తూ, మాక్ పోల్ ప్రక్రియను ఏ సమయానికి మొదలు పెట్టారు? మాక్ పోల్ నిర్వహించే సమయంలో మెషీన్ లలో సమస్యలు ఏమైనా వచ్చాయా?మాక్ పోల్ పూర్తైన అనంతరం మర్చిపోకుండా మాక్ పోల్ క్లియర్ చేసి ఖచ్చితంగా ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభించే విధంగా మెషీన్ లను సిద్ధంగా పెట్టుకోవాలని సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉండే పోలింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా మాక్ పోల్ ప్రక్రియను గమనించారుగా ఎటువంటి సమస్యలు ఏమి లేవుగా అని అక్కడే ఉన్న ఏజెంట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .. కార్యక్రమంలో పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

**-నియోజకవర్గంలో 61.55 శాతం పోలింగ్ నమోదు**

మంథని,మంథని నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసులు భద్రతా సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఓటర్లు.. తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. నియోజకవర్గంలో 61.55శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంథని నియోజకవర్గంలో మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి, మలహర్,కాటారం, మహ ముత్తారం, పలిమేల,మహాదేవపూర్, మండలాలు ఉండగా కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం ఉదయం నుంచి ప్రజలు బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. అప్పటికి క్యూలైన్లో ఉన్నవారందరికి ఓటు వేసే అవకాశం లభించింది. మంథని నియోజకవర్గంలో నియోజకవర్గంలో మొత్తం 2,39,699 మంది ఓటర్లు ఉండగా అందులో 1.17,352 మంది పురుషులు,1,22,329 మంది మహిళలు,18 మంది థర్డ్ జెండర్లు ఓటర్లుగా ఉన్నారు. నియోజకవర్గంలో ఉదయం 9 గంటల వరకు 10.17 శాతంగా, 11 గంటలకు 27.41 శాతంగా, మధ్యాహ్నం ఒంటిగంటకు 48.21 శాతంగా, మూడు గంటలకు 56.2 శాతంగా ఓటింగ్ నమోదయింది. సాయంత్రం ఐదు గంటల వరకు పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 63.86 శాతం ఓటింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల సరళని జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులతో, జాతీయ భద్రతా బలగాలతో భారీబందోబస్తునుఎన్నికల అధికారులు చేపట్టారు. మంథని పట్టణంలో రామలింగం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హాలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలీస్ అధికారులకు తగు సలహాలు సూచనలను అందించి అప్రమత్తం చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం లను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూముకు తరలించారు.

# రిసెప్షన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పి

భీమవరం:(మే 13) సాధారణ ఎన్నికలు పోలింగు ప్రక్రియ అనంతరం ఈవియంలు స్ట్రాంగు రూమ్ లలో భద్రపరచుటకు రిసెప్షన్ సెంటర్లును పరిశీలించిన జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్.సోమవారం స్థానిక డాక్టరు బి.వి. రాజు కళాశాలలో ఆచంట, తణుకు, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగు రూమ్ లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్లును జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల తో కలసి జిల్లా కలెక్టరు పరిశీలించారు. పోలింగు పక్రియ అనంతరం నాలుగు నియోజక వర్గాలు నుండి ఈవియంలు, తదితర మెటీరియల్ స్వీకరించి, స్ట్రాంగు రూమ్ లలో భద్రత పరుచుటకు రిసెప్షన్ సెంటర్లును పరిశీలించి అధికార్లకు దిశా నిర్దేశం చేశారు. రిసెప్షన్ సెంటర్లుకు వచ్చే అధికార్లకు, సిబ్బందికి వండుతున్న ఆహార పదార్థాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పొలింగు ముగిసిన తదుపరి నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి వారికి కేటాయించి స్ట్రాంగు రూమ్ దగ్గర ఉన్న రిసెప్షన్ సెంటర్లుకు అప్పజెప్పి ఆర్వో సూచనల మేరకు భద్రపరచాలన్నారు. నాలుగు నియోజకవర్గాల నుండి వచ్చే అధికారులు, సిబ్బంది, కారు డ్రైవర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయాలు కల్పించినట్లు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ తెలిపారు. భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరచనున్నట్లు తెలిపారు.భీమవరం పట్టణ పరిధిలోని 99, 137 పోలింగ్ స్టేషన్ లను జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.జిల్లా కలెక్టరు వెంట జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల, ఎలక్షన్స్ అధికారులు,పోలీసు అధికారులు సర్వే అధికారులు బృందం, తదితరులు పాల్గొన్నారు.



# బుట్టాయగూడెం లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



బుట్టాయగూడెం (మే13 :-2024సార్వత్రిక ఎన్నికలు మండలంలోని ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఉదయం నుండే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ బూత్ ల దగ్గర బారులు తీరారు.ముసలివాళ్ళు సైతం ఓటు వేయడానికి ఆత్రుతగా ముందుకు వచ్చారు.మండలంలో ఓటు ఉండి వేరే రాష్ట్రాలు, వేరే దేశాలలో ఉంటున్న వారు కూడా ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు కూడా ఎంతో ఎక్కువ శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో ఎక్కడా కూడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండాఎంతోప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి.వైసిపి పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి,ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దుద్దుకూరు లో తమ ఓటుహక్కు వినియోగించు కున్నారు.స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావు కోయ అంకంపాలెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు .మండలంలోని మొత్తం 43027 మంది ఓటర్లు ఉన్నారని,దీనిలో పురుషులు 20170, స్త్రీలు 22853 ఇతరులు 4ఉన్నారని మండలంలో మొత్తం 54పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ సి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.జైనవారిగూడెం పోలిం గ్ కేంద్రంలో ఉదయం ఒక గంట సేపు ఈవియమ్ లు పనిచే యలేదని తహశీల్దార్ తెలిపారు.

# దాడులతో ఓటమిని అంగీకరిస్తున్న బుగ్గన.... కోట్ల సుజాతమ్మ

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- మే 13 ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగ్రామం బేతంచర్లలోనే ప్రజల నుంచి వ్యతిరేకత స్పష్టంగా కనిపించడం వల్ల ఓడిపోతానన్న భయంతో దాడులకు తెగబడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె సోమవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్యాపిలిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి పై పోలీసుల సహాయంతో దాడి చేయించడం అలాగే బేతంచర్లలో స్వతంత్ర అభ్యర్థి ఆయన అనుచరులు దాడికి దిగడం హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. సొంత ఊర్లో కూడా మంత్రి బుగ్గన పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారంటే ఆయన పనితీరు ఎలాంటిదో అర్థమవుతుందని ఆయన అన్నారు గతంలో కూడా ఆయన వ్యవహార శైలిపై ఎదురు మాట్లాడిన వారిని పోలీసు కేసులు అనుచరులతో దాడులు చేయించడం వంటి దిగజారుడు చర్యలతో ప్రజల మనసులో స్థానం కోల్పోయారని ఆమె అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఓటమి భయం వెంటాడుతుండటంతో మంత్రి బుగ్గన లో అసహనం పెరిగిపోయిందని ఆమె అన్నారు. అయితే ఆయన దాడులు చేసినా, భయభ్రాంతులకు గురిచేసినా ఎవరు ఆందోళన చెందవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190